# బ్రతుకు బాట

రచన:
శ్రీ సి. హెచ్. సోమలింగాచార్యులు

అర్థరాత్రి... ఆకాశమంతా కారుమబ్బులతో నిండి, గాఢాంధకారం ఆవరించింది. ఉండుండి మొయిలు మాటునుంచి మెరుపుతీగలు "జిగిల్" మని మెరుస్తూన్నాయి. వాటి వెనకనే పిడుగులు భయంకరంగా గర్జిస్తూ, నిద్రిస్తూన్న జనతను, గుండెలదిరేటట్లు చేస్తూన్నాయి. మానవ మనుగడకే ముప్పువాటిల్లినదో యనునట్లు, ప్రకృతి ప్రళయాట్టహాసాలతో, వాయుదేవునితో చేతులుకలిపి. నాటి నిద్రిస్తూన్న ప్రజను భయాందోళనలతో ముంచెత్తుతున్నాయి.

కుండ పోతగా కురుస్తోంది వర్షం......లోకంలోని కుళ్ళును, పాపాన్ని కడిగిపారేస్తున్నట్లు గంగాభవానీ పరవళ్ళు త్రొక్కుతూ కురుస్తోంది.

ఆ భయంకరాట్టహాసాలలో కంటికి నిద్ర రావడం లేదు. కిటికీదగ్గర కుర్చీలో కూర్చుని, ఆనాటి భీకర ప్రకృతిని తిలకిస్తూ, నిట్టూర్చాడు రఘు. అతని మనసు పరిపరి విధాలుగా ఆలోచిస్తోంది.

తన జీవితంలో ఇలా ఎన్ని నిట్టూర్పులు విడవాలో, ఎంతమంది శాపనార్థాలు, నిష్ఠూరాలూ తగలాలో అతనికి అర్థం కావటంలేదు... కట్టుబాట్లనే బంధంలోనుండి బైట కాలు పెట్టనివ్వని సంఘం, అతను చేసిన ఒక మంచిపనిని హర్షించలేక పోయింది. ఫలితం—నిందలు నిష్టురాలూ, అతని మనసు భరింపరాని ఆవేదనతోనిండి పోయింది.

మంచివాడికి ఆ మంచిమీద ఎంత మమత కలుగుతుందో, చెడ్డవానికి ఆ చెడుమీద అంత మమత కలుగుతుంది. మానవమనుగడకు, మంచి సోపానపంక్తులను సమకూరిస్తే, చెడ్డ దాని వెనకనే మసలుతూ, అది ఎప్పుడు పడిపోతుందా, తను ఎప్పుడు అధిష్టిద్దామా అని చెడ్డ నిరంతరము ఎదురుచూస్తుంది. అటువంటప్పుడు మానవ మనుగడకు సార్థకత యేది ?

మంచి చెడ్డల కలయికే, మానవజీవిత మంటారు పెద్దలు... కానీ, అందులో నిజమూ, అబద్ధమూ ఉన్నాయి... కాదనలేము... మంచి మనసును చెడ్డ యెదురయి ఢీకొంటే, అది భరింపరాని ఆవేదనే అవుతుంది. పెద్దలేర్పరచిన సంఘ కట్టుబాట్లు, సాంఘిక ఆచారాలూ కాలదన్ని, నడుస్తున్న కాలానికి అనువుగా చరించిన మానవుని, కసితో, అతని బ్రతుకుబాటను మూసి, అతని మనసును గాయపరచి ఛిన్నాభిన్నం చేస్తోంది... కానీ, ఒకమంచిపనిని చెయ్యడానికి ఎన్నో బాధలకు గురైతేనే కానీ, అది సాధ్యం కావడంలేదు. సంఘం గీతలో మగవానికి యున్న యిబ్బందులు ఎదురయితే, ఇక ఆడదాని గతి ఏమిటి ?...

మన హిందూ సాంప్రదాయం అటువంటిది !

అయితేనేం ! విధవా పునర్వివాహం చేసుకోడంలో తప్పేమిటి ! !

ఆ ప్రశ్నే నిజంచేసినందుకు అతనికి మిగిలిందేమిటి!!!

సంఘం సుఖంగా బ్రతకనిచ్చిందా! లేదు. తన ఆధిక్యత తప్ప ఇందులో ఇతరుల ఆధిక్యతను అది ఎప్పుడూ ఒప్పుకోదు... అందుకు ఫలితం! భరింపరాని ఆవేదన !! భగవాన్!... అది మనసులో బాధ... వర్ణనాతీతం...

అతను చేసిన నేరం యేమిటి?... అతి చిన్నప్రాయంలో, వైధవ్యంపొందిన 'అబల'కు అతని హృదయంలో స్థానం కల్పించడం నేరమా!!... నిజంగా, చిత్తశుద్ధితో అవలోకిస్తే, అతను చేసిన నేరం, అపకారం ఏమీ లేవు. మరి, ఈ దిగ్బంధన దేనికి?...

ఆకాశంలో మెరుపు మెరిసింది. వెనువెంటనే ఎక్కడో పిడుగుపడింది... అతని ఆలోచనలన్నీ చెదిరిపోయాయి... కిటికీలోనుండి బయటకుచూశాడు రఘు. ఇంకా వర్షం కురుస్తూనేవుంది. ఈదురుగాలి కొడుతోంది. లేచి వెళ్ళి కిటికీ రెక్కలు మూసి వచ్చి కుర్చీలో కూర్చున్నాడు. పరాధీనమయిన అతని మనసు కళ్ళెంలేని గుర్రంలా పరుగెడుతోంది.

అవును... రాధ... చిన్నప్పటినుండీ అతనితో ఆడిపాడిన రాధ—విధి ఆడిన దాగుడుమూతలలో, ఆమె మరొకరికి పరాధీనమైంది. సాంఘిక కట్టుబాట్లనూ, సంఘపు హద్దులనూ దాటిగాలేక అశక్తురాలయి, నిస్సహాయంగా, కనిపెంచిన తల్లిదండ్రుల అధికారదర్పానికి లొంగిపోయిందా అబల.

ఆనాటి అతని ప్రేమ ఏమయింది? కుల మత భేదాలు అడ్డువచ్చాయి. ఆ క్షణంలో అతనికన్నా వారే ఎక్కువయ్యారు...తరతరాలుగా ప్రేమకు స్థానం లేకుండా చేస్తోంది ఆర్థికపరిస్థితే...అతనేగాని, ఆ క్షణంలో ధనవంతుడయితే, ఆమె తల్లిదండ్రులు సులక్షణంగా ఇచ్చి వివాహం చేసేవారేమో!

ఆఖరుకి ఏమైంది? నిశ్చలమూ, నిర్మలమూ అయిన వారి ప్రేమ ఫలించింది. కానీ, పెండ్లిఅయి, ముచ్చటగా మూడు నెలలు గడవకముందే, విధి ఆమె పసుపు కుంకుమలను చెరిపివేసింది...

అతి చిన్నవయసులోనే, ఆ అబల నుదుట కుంకుమ చెరిపి, ఆమెగుండెలో ఆరని కార్చిచ్చును రగిల్చి, ఆమె జీవితమే ఎండిన మోడులా చేసిన ఆ విధియొక్క కఠోర పాషాణయుతమయిన గుండె ఎటువంటిదో అర్థం అవుతోంది!...

నేరం చిన్నదే!...కానీ శిక్షమాత్రం పెద్దదేఅయింది...కానీ, అలా ఎండి, మోడువారిన ఆశాలతకు ఆసరాయిచ్చి, నీరుపోసి చిగురింప జేసినందుకు; ఎండబారిపోతున్న ఆమెసున్నితమైన హృదయంలో, నవనీతాన్ని చిలికించి, తిరిగి ఆశాజ్యోతి వెలిగించినందుకు; ఆ అబల నుదుట తిరిగి భారతనారీ చిహ్నమయిన పసుపు కుంకుమలను పులిమినందుకు; అతి చిన్న వయసులోనే, నాశనం కానున్న ఆమె జీవితంలో ప్రవేశించి, క్రొత్త ఆశలను చిగురింప చేసినందుకు అతనికి కలిగిన ఫలితం ఏమిటి?

అదే, సంఘం విధించిన కఠోరశిక్ష—నిందలూ...అవమానం...అవహేళన...భగవాన్!...ఇక యీ లోకం మారదా!!...అతను చేసినది మంచిపనిగాదా!!! ఒక అబల జీవితం పడిపోకుండా కాపాడే అర్హత అతనికి లేదా?...మంచి చెడ్డల కలయికే మానవజీవిత మంటారు. చెడుతనం వదిలి, మంచితనంతో చేసిన చిన్న పనికి అతనిపై ఇంతగా ఆగ్రహించాలా! భగవాన్!...ఏమిటీ అన్యాయం!!...అవమానం!!!...

ఒక్కసారిగా రివ్వుమని వీచింది గాలి. కిటికీరెక్కలు దఢదఢ కొట్టుకున్నాయి...ఆ నిశీధిలో, ఆ మెరుపులలో, వర్షం ధారలు కనిపిస్తున్నాయి. కుండపోతగా కురుస్తోంది వర్షం...మరల ఎక్కడో పిడుగు పడింది—గుండెలు పిండేలాగున.

ఉలిక్కిపడి కుర్చీలోనుండి లేచాడు రఘు. కిటికీ రెక్కలు యీసారి బలంగామూసి, కుర్చీలోకూర్చున్నాడు...కానీ...నిద్ర రావటం లేదు. శాంతిలేని మనసుకు విశ్రాంతినిచ్చే నిద్ర కరువయింది. ప్రక్క మంచంపై దృష్టి సారించాడు రఘు. ప్రశాంతంగా నిద్రపోతోంది రాధ...నిండా ముసుగు బిగదన్ని...

ఈ లోకంలో జరిగే అన్యాయం, అక్రమాలతో, తనకు అక్కరలేనట్లు, చిరునవ్వుతో వెలుగుతోంది, ఆమె ప్రశాంతమైన వదనం...ఆమె ఆశాలత—వాడి, వంగి నేల రాలిపోయినపుడు లేని, ఆశ, ఆనందం, యీనాడు ఆమె ముఖబింబంలో కనిపిస్తున్నాయి.

ఆనాడు, ఆమె జీవితంలో తోడు కరువై, విలపించి దుఃఖసాగరంలో తేలిపోయి, పరవశత్వం చెందుతోంది అది క్షణికం కారాదని కోరుకొంటోందేమో! సుషుప్తావస్థలో నున్న ఆమె మనస్సు!!

జీవితంలో నిండా పదునెనిమిది వసంతాలు నిండని అబల, తొలిసారిగా తుపాను తాకిడికి తట్టుకోలేక, ఆనందానికి సోపానపుంక్తులను సమకూర్చే జీవిత పుష్పం వాడి, వంగి, నేల రాలనున్న తరుణంలో దానిని చేతిలోకి తీసుకొని, చల్లని ప్రేమామృతాన్ని చిలికించి, ఆమె మనసులో మల్లెలు కురిపించి, తన జీవన నౌకను చేపట్టిన, అతనికి చిరునవ్వుతో కృతజ్ఞత సమర్పిస్తోంది, నిద్రావస్థలోనున్న ఆమె సుకోలమైన మనసు!!!

కానీ ఆమె మొదటిసారిగా జీవితంలో తొలిసారిగా ప్రేమించి, అతనిచే ప్రేమింప చేసుకొని, ఆనందలోకాలకు మార్గం తెరిచే సమయంలో, అతని విశాల బాహువల్లరిలో తలదాచుకొని, అతని సున్నితమైన హృదయంలో ఐక్యం అయిపోవాలని, తపాతపాలాడే సమయంలో!!...ప్రేమించి, మనసిచ్చినవానినే వివాహం చేసుకొని, అతనితోనే తన జీవితాన్ని సాగించుకోవాలనుకొనే సమయంలో!!!...మంచి మనసుతో, ప్రేమించిన ప్రియునికి జీవితాంతం ఆ మంచిమనసుతో, అతని జీవిత భాగస్వామినియై సేవ చేయాలనుకొనే తరుణములో!...విధి ఆడిన దాగుడుమూతల ఆటలో ఆమె ఆశలూ, ఆశయాలూ వమ్ము అయిపోయి, ఆమె సుమకోలమైన మన మనసును ఛిన్నాభిన్నం చేసి, తీరని దుఃఖసాగరంలో ముంచి, ప్రేమించిన ప్రియునికి కాకుండా, ముక్కు

ముఖమెరుగని వేరొకరికి భార్యగా, అర్ధాంగిగా చేసింది విధి...కానీ, విధిని నిందించి ప్రయోజనమేమిటి?...తన కర్తవ్యాన్ని నిర్వర్తించుకుంది. అందుకు మానవులు బాధ్యులా!

అంతటితో ఊరుకున్నాడా—లేదు. మరల ఆమె జీవితంలో ప్రవేశించి, వివాహానంతరం, సంసార సౌఖ్యాలను పొందకముందే, ఆమె పసుపు కుంకుమలను గాలికి ఎగురకొట్టి, ఆమె భర్తనుండి వేరుచేసి, ఆ అబలను దూరంగా విసరివేసింది. వెన్నవంటి మృదువైన మనస్సు గల ఆ అబల, ఆ దెబ్బకు తట్టుకోలేక నేల కూలిపోవు తరుణంలో—ఆపద్బాంధవుడిగా, తనను ఆదుకొని, మరల ద్వితీయ వివాహం చేసుకొని, మరల తన పసుపు కుంకుమలను, నలుగురిలో ఒక స్థానాన్ని కల్పించిన అతని అండలో సుఖాన్ని సంతోషాన్ని పొందగలుగుతున్నాననే ఆనందం, నిద్రిస్తున్న ఆమె ముఖమండలంలో ప్రస్ఫుటంగా కన్పిస్తోంది.

× × ×

శాంతిలేని అతని ఆలోచనలు నిలకడదప్పి, అనంతమయిన ఆలోచనలను రేపుతోంది. అతను చెయ్యదలచుకొన్నదానిని ధైర్యంగా సాధించాడు...కానీ, అతని మనసును ప్రశాంతంగా ఉండనివ్వడం లేదు ఈలోకం. ఎలా బ్రతకడమనే ప్రసక్తి లేదు అతనికి. కానీ—జీవితం ఆనందమయంగా గడపవలసిన ఈ తరుణంలో, అతన్ని చూసి లోకానికి, సంఘానికి, కన్నెర్ర చెయ్యడమెందుకు?—

ధైర్యంచేసి, జీవితం నాశనం కానున్న ఒక అబల—అందులోనూ విధవయయిన అబలను, వివాహమాడి, మునిగిపోవనున్న ఆమె జీవితనౌకను, పదుగురిలో ఆమె గౌరవాన్ని నిలబెట్టినందుకా?...

జీవితంలో ఎన్నో అఘాయిత్యాల్ని తట్టుకొని, ప్రశాంతంగా గడుపుతున్న అతనికీ, జీవితానికీ, మరల ఘర్షణా!!...ఆమె జీవితనావ, నడిసముద్రంలో మునిగిపోవు సమయంలో, దానిని చేజిక్కించుకొని వొడ్డుకు చేర్చి, రక్షించినందుకు—భగవాన్! ఎన్ని నిందలు, అవమానాలూ—కానీ, దేనినీ లెక్కచెయ్యని రాతి గుండె అతనిది...

ఒకనాటి అతని చెలి, ప్రేయసి—విధి బలీయమయి, వేరొకరి సొత్తయి, నేడు ఆధారంలేక, ఆమె జీవితమే శిధిలమై పరితపించు సమయంలో, మరల పదుగురిలో తాళికట్టి, అతను—అర్ధాంగిగా చేసుకోవడంలో తప్పు ఏముంది?

రాధ...రఘు చిననాటి నెచ్చెలి...ఆనాడు మరొక వ్యక్తికి అధీనమయినా, ఈనాడు వారిద్దరిని దరికి చేర్చి, మరల జీవితంలో సుఖాలనూ, ఆనంద అనుభూతులనూ పొందేలా వారిరువురినీ ఏకంచేసింది విధి. ఏమయినా విధి నిర్ణయాన్ని ఎవరూ కాదనలేరు. కానీ విధవయైన ఒక




Manufacturing ¼ H.P. 20 H.P,—3 Phase RPM Motors 960, 1450 & 2890 Monoblock set 2 H.P. to 20 H.P.3 Phase ½ HP. to 2 H.P

*Dealers in Madras City:*—UNITED AGENCIES 96, Arminian Street, Madras-1.

POPULAR ELECTRICALS, 329, Thambu Chetty St., Madras-1

Sole Agents for Eastwhile Hyderabed & Maharashtra State, M/s. Vijai, Agencies 24, Market Road, Secundarabad-3.

*Agents for Cuddappah Dt:*—

M/S. V. S REDDY & CO.,
4/192, Dr. Ayyaswami Pillai St.,
Cuddapah (A.P.)

అబలను, పునర్వివాహం చేసుకోవడమే తప్పయింది సంఘానికి. అదే, అతని జీవితంలో మరువరాని, చెయ్యరాని అపరాధమైంది. అయితేనేం! ఆమె ప్రేమించిన ప్రేయసే కావచ్చు. కూలిపోవనున్న ఆమె జీవితాన్ని నిలబెట్టిన ఘనత ఒక్క రఘుకే చెందింది. అలా జీవితాలను సార్థకత చేసుకొన్న వ్యక్తులు ఎంతమంది వున్నారనే ప్రశ్న ఎదురయింది అతనికి. సాహసించి ఒక అబల జీవితాన్ని నిలబెట్టినందుకు, జీవితంలో తోడు కరవై, నాశనం కానున్న ఒక స్త్రీ జీవితాన్ని పునరుద్ధరించినందుకు అతనిని సమాజం చిన్నచూపు చూసింది.

ఆనాడు, అతని ద్వితీయ వివాహానికి అతని మిత్రులు అతన్ని పొగడుతూ అభివందన సందేశాలు పంపారు. అతని సాహసానికి సహచరులు గొప్పగా పొగిడారు అతని ఆదర్శ వివాహాన్ని చూసి, మిత్రులనదగ్గవారు ఎంతగానో వింత చెందారు. కానీ, అదే పెద్దలకు కోప కారణమైంది.

భగవాన్ ! నీ అనంతమైన ఈ సృష్టిలోనే భేద భావాలా !! అతని వివాహాన్ని కండ్లారా గాంచి, ఆనందించే తల్లిదండ్రులు లేరు. అతను బంధువు లనుకున్న వారుకూడా కోపగించి, అసహ్యించుకుని రాలేదు. ఆమె తరఫున ఆమె తల్లిదండ్రులిరువురూ రాకపోయినా ఆ తరువాత వారిద్దరినీ హృదయపూర్వకంగా ఆశీర్వదించి, కన్నీరు నింపుకున్నారు...పాపం! ఆ వృద్ధదంపతులు...

సాహసించి, ఈ పని జరిగించిన ఆ వృద్ధ దంపతుల హృదయాలకు, లోపల నాలికనుండి వెలువడే పరుష వాక్యాలు, వారి ములుకుల్లో ఎన్ని తగిలినా, సహించి, ఓర్చుకుని ఊరుకోగలిగారు...వారుమాత్రం ఏం చెయ్యగలరు ? పదునెనిమిది వసంతాలుకూడా చవిచూడని ఆ మగువ, జీవితాంతం యింటి మూలలలో పడి, కృంగి, కృశించి, నశించిపోతుంటే, వారి హృదయాలు యెంత ఆవేదనతో కృంగిపోతాయో మనకు అర్థంకాదు...తమ చిన్నారి కుమార్తె, పచ్చని పసుపు కుంకుమలతో నూరేళ్ళు మనగలుగుతూ, ఆ చిన్నారి ముఖంలో చిరునవ్వు చిందుతూ, సుఖమయమైన దాంపత్య జీవితాన్ని గడుపుతూ వర్ధిల్లాలని కోరుకునే ఆ తల్లిదండ్రులకు, ఒక్కసారిగా ఊహింపరాని పెద్ద దెబ్బతగిలితే, వారి సున్నిత హృదయాలు ఎంత ఆక్రోశిస్తాయో మనకు ఏమి తెలుసు? అసలు అర్థమేకాదు...

కానీ, పసుపు కుంకుమలకు నోచుకోని ఆ మగువను, అతను మరల పెళ్ళి చేసుకుంటానని ధైర్యంగా నిర్భయంగా వారిని అడిగినపుడు, మొదట భయాందోళనలతో కంపించిపోయిన వారి హృదయాలు, చివరకు ధైర్యంచేసి, ఆమెకు అతనితో రెండవ పెళ్ళి జరిపించి ఆదర్శమూర్తులయ్యారు...ఆ క్షణంలో వారి ముఖంలో తాండవించిన ఆశ, ఆనందం అంతా యింతా కాదు. వారి హృదయాలకు కలిగిన సంతోషాన్ని ఏమనివర్ణించగలను ?

అటుపైని జరిగినదేమిటి? అతని తల్లిదండ్రులు లేకపోయినా, 'నా' అనుకున్న అతని బంధువులు కినుక వహించి రాలేదు. అందుకు అతనికి విచారమే లేదు. పాపాల పుట్టయయిన యీ లోకంలో ఎవరు ఎవరికోసం విచారించాలి? మనసును భ్రమలో ముంచుకొని, కల్పించుకొన్న బంధువులూ, బంధుత్వాలూ శాశ్వతమా ?... అలా కల్పించుకొన్నా. చివరకు మిగిలింది యేమిటి ??? జీవి అంతరించినా, మిగిలేవి, తరతరాలుగా చెప్పుకునేవి మంచిచెడ్డలు మాత్రమే!.. అదే నిజమైతే, ఒక మంచి పని చేసినందుకు అంత చెడ్డ ఎదురయి, మానవుని అథోలోకాలకు దించడానికి కారణమేమిటి?...

అది ఎవరికీ తెలియదు. తెలిసిన నగ్నసత్యం ఖర్మ... లోకం తీరే అది...కానీ, వారి వివాహానికి ఎవరూ రాకపోయినా, ఆమె తల్లిదండ్రులూ, అతని కష్టసుఖాలను సానుభూతితో పంచుకున్న మిత్రులూ, వారి వివాహాన్ని అతి నిరాడంబరంగా జరిపించారు...

రాధ ! ... అతని చిన్ననాటి రాధ !! ..ఒకనాడు కాకపోయినా, ఈనాడు ధర్మపత్ని అయింది. ఆమె జీవితానికి ఒక విలువను కల్పించి పదుగురిలో ఆమెగౌరవాన్ని నిలబెటినందుకు అతని హృదయం ఎంతో పరవశత్వం చెందుతోంది.

× × ×

గోడ గడియారం పన్నెండు గంటలు కొట్టింది.

ఉలిక్కిపడి గడియారంవైపు దృష్టిసారించాడురఘు. అర్ధరాత్రి పన్నెండు గంటలు చూపుతోంది. మనసులో

(తరువాయి 19వ పేజీలో)

(10వ పేజీ తరువాయి)

తండ్రి మెదిలాడు...కళ్ళు చెమ్మగిల్లాయి అతనికి...నిలకడలేని మనసు అనంతమయిన ఆలోచనలు రేపుతోంది. చంచలమైన అతని మస్తిష్కం గతంలోకి పరుగులు తీస్తోంది.

చీమకయినా అపకారం చెయ్యని అతని తండ్రి, నీతికి నిజాయితీకి పేరుమోసిన అతని తండ్రి: మంచికి సయితం కట్టుబడిన అతని అతని తండ్రి; జీవిత మధ్య దశలో విధి వక్రించి ఆస్తిపాస్తులను కోల్పోయాడు. జీవితంలో మరచిపోలేని ఈ పెద్దదెబ్బతో, తలక్రిందు లయింది వారి కుటుంబం. ఉన్న ఆస్తిని సక్రమంగా వినియోగించలేక, అడిగినవారికి లేదనకుండా యిచ్చివేసి, నాశనమయిపోయాడు అతని తండ్రి...వారి కుటుంబం అల్లకల్లోలమైన పరిస్థితిలో బంధువులుగాని, అతని మిత్రులుగాని ఆదుకోలేక పోయారు. బంధువుల విషపు చూపులలో పడి, పతనమయిన వారి కుటుంబం బాధను చూడలేక అతని తండ్రికి తీరని మనోవ్యాధి సంక్రమించింది. అతను మంచితనంతో చేసిన ఉపకారాలను, ఆ మంచి, కూడా ఆనాడు కాపాడలేకపోయింది.

"విధి అనుకూలించనపుడు మానవులు పరిస్థితులకు బానిస లవవలసిందే కదూ!"...

అంతటితో సరికానియట్లు, గ్రామంలో విపరీతంగా కలరా వ్యాపించింది. అది దురదృష్టవశాత్తూ, అతని తండ్రికికూడ సోకి, వారం రోజులు మంచంమీద పడి, చివరకు యీ లోకాన్నే విడచిపోయాడు. తండ్రి మరికొన్ని నెలలకే, తల్లికూడ యిహలోకం నుండి నిష్క్రమించి, తండ్రిని కలుసుకుంది.

ఏకాకియయిన అతని జీవితం ఇక ఎట్లా గడపాలో, ఎలా బ్రతకాలో, తెలియని అయోమయంలో పడింది, అతని బ్రతుకు. కాని కష్టంలో ఆదుకోలేని బంధువులు, ఊరడింపులతో సలహాల నిచ్చారు. అవి ఎందుకు?... హేళన చెయ్యడానికా?...లోకమంటేనే యేదో నిర్లక్ష్యం, బ్రతుకంటేనే అసహ్యం కలిగాయి...

అటువంటి కష్టసమయంలో అతన్ని ఆదుకుని, ఊరడించి, బ్రతుకుమీద ఆశనూ, ధైర్యాన్నీ కలిగించారు... అతని తండ్రిగారికి ఆప్తమిత్రులూ, చిన్ననాటి స్నేహితులు అయిన జగన్నాథంగారు.

అందరినీ పోగొట్టుకొని, జీవితంలో పదునైదు వసంతాలు నిండని పిన్నవయసులోనే ఎదురయిన కష్ట పరంపరలను ఎదుర్కొనే ధైర్యం లేక, నిస్సహాయుడయిన అతనికి, వారి యింటిలో ఆశ్రయం యిచ్చి, ధైర్యం చెప్పి ఆదుకున్నారు జగన్నాథంగారు. వారేకాని, ఆ పరిస్థితిలో చేయూత నివ్వకపోతే, అతని ఏమి అయ్యేదో ఊహిస్తే, అతని శరీరం భయంతో గజగజ వణుకుతోంది.

ఆ విషమ పరిస్థితిలో బంధువులన్న వారు తనను ఆదుకోగలిగారా!...ఆపద సమయంలో ఉచిత సలహాల నిచ్చి చేతులు కడుక్కునే బంధువులు కూడ ఒక బంధువులేనా!!...అని అతనికి ఆ క్షణంలో అనిపించింది.... అతను, వారి దయాభిక్షతో చదువుకుని, యీనాడు యింతటివాడయినా కూడా, ఆ సహృదయులపట్ల, అతనికి ఏనాడూ నిర్లక్ష్యభావం లేదు...మీదు మిక్కిలి, వారంటే, అతనికి గౌరవభావం కలిగింది. అంతటివాడిని చేసిన జగన్నాథంగారికి జీవితమంతా ఋణపడి వున్నాడతను. జగన్నాథంగారు, తమ చిన్నారికుమార్తె రాధతోపాటు అతనినీ ఎంతో ప్రేమతో చూశారు. వారి నిస్వార్థమయిన ఆదరణను ఏవిధంగా అతను కీర్తించగలడు!...పొగడగలడు !!

రాధ !......చదువు సంధ్యలలో, ఆటపాటలలో, అతని సహాధ్యాయిని. ఏమిటో, ఆ రోజులలో ఆమె అంటే అదోక విధమయిన అభిమానమూ, ప్రేమ కలిగాయతనికి. ఆనాడు రాధ తనని ప్రేమిస్తోందని, చాలా కాలానికిగానీ తెలుసుకోలేకపోయాడతను...

అప్పటినుండి, అతను ఎంతో గాఢంగా ప్రేమించాడు రాధను; కానీ, ఏమి ప్రయోజనం కలిగింది? అతని ప్రేమను, అగ్నిజ్వాలలా మండుతున్న అతని గుండెలలోనే దాచుకోవలసి వచ్చింది. ధైర్యం చేసి, బయటకు వెల్లడించలేని నిస్సహాయస్థితిలో పడింది, అతని మనసు. ఎలా చెప్పగలడు అతను?... "తనకు జీవితంలో ఆశను కల్పించి, ఒక బ్రతుకుతెరువు చూపిన వారితో, తమ కుమార్తెనిచ్చి, పెళ్ళి చెయ్యమని" ఎట్లా చెప్పగలడతను ?...

(సశేషం)


# కథాంజలి

[కథల మాస పత్రిక]

స్థాపితం 1938.

*

విడి ప్రతి ... 0-25 పై.

సంవత్సర చందా ... రూ. 4-00

(ప్రత్యేక సంచికలతో సహా)

అన్ని హిగ్గిన్ బాథమ్స్, స్వదేశమిత్రన్ బుక్ స్టాల్సులోనూ దొరకును.